కొత్త చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

అవగాహన సదస్సులో కలెక్టర్ టీఎస్ దివాకర

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ఏటూరునాగారం/కన్నాయిగూడెం, ఏప్రిల్ 26 : భూ భారతి చట్టం ద్వారానే భూ సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ టీఎస్ దివాకర్ అన్నారు. ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశం హాల్‌లో, కన్నాయిగూడెం మండలంలోని రైతువేదికలో శనివారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో చాలా వరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, భూ భారతిలో రీసర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దస్తావేజులు, విరాసత్ పట్టామార్పిడికి తప్పనిసరిగా కమతం జతపర్చడం వల్ల భవిష్యత్‌లో గొడవలు ఉండవన్నారు. కాగా, అసైన్డ్ భూములను తమ పేరుపై పట్టా భూములుగా మార్చాలని కన్నాయిగూడెంలో రైతులు కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం వాటికి ఎలాంటి పరిష్కారం లేదని, త్వరలో వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. సదస్సులో తహసీల్దార్లు జగదీశ్వర్, వేణుగోపాల్, ఎంపీడీవో అనిత, ఎంపీవో కుమారస్వామి, డీటీ రాహుల్, ఆర్ఐ కిరణ్‌కుమార్, రైతులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సదస్సుకు ఎండ దెబ్బ

ఏటూరునాగారంలో ముందుగా ఈనెల 21న సదస్సు నిర్వహించాలనుకున్నప్పటికీ 23కు వాయిదా వేశారు. ఆరోజు కూడా అనివార్య కారణాలతో వాయిదా పడింది. 26న(శనివారం)గిరిజన భవన్‌లో అవగాహన సదస్సు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12గంటలకు సమావేశం ఉంటుందని ప్రచారం చేశారు. ఎండ తీవ్రంగా ఉండడంతో ఒంటి గంట వరకు కూడా రైతులు తక్కువగా రావడం, గిరిజన భవన్‌పై కప్పు రేకులు ఉండడంతో లోపల వేడి తట్టుకునేట్లు లేకపోవడంతో అధికారులు అప్పటికప్పుడు ఐటీడీఏ సమావేశం హాల్‌లోకి సదస్సు మార్చారు. దీంతో అధికారులు, రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.

కొత్త చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ రాహుల్‌శర్మ

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్

మహాముత్తారం, ఏప్రిల్ 26: భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం మహాముత్తారం మండలం బొర్లగూడెం, మల్హార్ మండలం కొయ్యూరు రైతు వేదికలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించగా కలెక్టర్ హాజరయ్యారు. చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్‌కార్డు లాగా భూమి ఉన్న ప్రతి రైతుకు భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

28న ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 26 : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలిమెల మండలంలో భూపాలపల్లి పోలీస్ ప్రజా భరోసా, అంతర్‌రాష్ట్ర సరిహద్దు జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్‌ఖరే శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో భూపాలపల్లి, ములుగు, బీజాపూర్ (సీజీ), గడ్చిరోలి (ఎంహెచ్), జిల్లాలకు చెందిన ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, ట్రోఫీలు అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే వారు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదని, క్రీడాకారులకు భోజన వసతితో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి వసతి సౌకర్యం ఉంటుందన్నారు. ఆసక్తిగల గల క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. వివరాలకు 917396147071, 917306907549 నంబర్లను సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సమ్మర్ స్పెషల్ ఆఫర్
★ శ్రీశైలి బ్యూటి పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

CHANGE OF NAME
I, SHANTHIKIRAN M Employed as PGT in English at TGMS, Narmetta, Jangaon District, T.G, India. I Have changed my Name From SHANTHIKIRAN MAMINDLAPALLY to SHANTHIKIRAN M for all purposes.

WANTED
jobs Apply Now!
★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

CHANGE OF NAME
★I, the undersigned LAVANYA BODIGE W/o KUMAR R/o H.No. 1-9-970, Postal Colony, Adalath, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.G., India. Has changed my name from VEDLAKOND SANGEETHA (Old Name) to LAVANYA BODIGE (New Name) for all purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహాముత్తారం : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మహదేవపూర్: గ్రామాల్లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కృష్ణకాలనీ : సింగరేణి కార్మికులను సభకు ఆహ్వానిస్తున్న సిరికొండ ప్రశాంత్

రజతోత్సవ సభకు గులాబీ దండు సిద్ధం

- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- సమావేశాలతో సమాయత్తం చేస్తున్న నాయకులు

గణపురం : సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి

మహాముత్తారం/ మహదేవపూర్(కాళేశ్వరం)/ టేకుమట్ల/ గణపురం/ కృష్ణకాలనీ/ మొగుళ్లపల్లి/ ములుగు రూరల్/ గోవిందరావుపేట/ కన్నాయిగూడెం, ఏప్రిల్ 26 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలేందుకు గులాబీ దండు సిద్ధమవుతున్నది. గ్రామాల్లోంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలేందుకు అవసరమైన ఏర్పాట్లను పార్టీ నేతలు చేస్తున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున్న సన్నాహక సమావేశాలు, సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్నారు. మహాముత్తారం మండలం పెగడపల్లిలో శనివారం బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీనాయక్ స్థానిక నాయకులతో కలిసి రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు ఉగ్రవాదుల చేతిలో హతమైన భారతీయులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. మాజీ సర్పంచ్ శ్రీరాం నాయక్, దన్ను నాయక్, స్వామి, శ్రీనివాస్, ధరం సింగ్, విజయపాల్ పాల్గొన్నారు. సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే – 5, 6, 8 ఇంక్లైన్ గనుల మీద పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు సిరికొండ ప్రశాంత్ కార్మికులను కలుస్తూ రజతోత్సవ సభకు ఆహ్వానించారు. అలాగే గణపురం మండలం బస్వరాజుపల్లి కేటీకే 8 ఇంక్లైన్‌లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.కార్యక్రమంలో తాళ్లపెల్లి శశికాంత్ గౌడ్ , సుంకరి గోవర్ధన్, బండారి రవి, ఏగుర్ల శ్రీను, తిప్పని రంజిత్ గౌడ్, పవర్, అనిల్, పూర్ణ యాదవ్, ఈర్ల రాజు, కుమార్, కిరణ్ హాజరయ్యారు. మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో రజతోత్సవ సభపై విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్టీ 25 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో నిర్వహించే మహాసభకు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్కారి ప్రకాశ్, కూరతోట శ్రీహరి, పెండ్యాల మనోహర్, తడకల రమేశ్,మాజీ సర్పంచులు శ్రీపతిబాపు, నాగుల లక్ష్మారెడ్డి, వెన్నపురెడ్డి వసంత మోహన్‌రెడ్డి, అలీంఖాన్, రాకేశ్, రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల నుంచి యువకులు, ఉద్యమకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ కార్మిక శాఖ టేకుమట్ల మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు పిలుపునిచ్చారు. గణపురం మండల కేంద్రంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పదేండ్లలో తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పార్టీ స్థాపించిన ప్పటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వాణిని వినిపించారన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ రజతోత్సవానికి మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మంద అశోక్‌రెడ్డి, అశోక్, చాడ క్రిష్టస్వామి, రామాచారి, బండారి మహేందర్, మామిడి సుధాకర్, వేముల శ్రావణ్, మామిడి రాజు, గంట సురేందర్, మామిడి రమణాకర్, రమేశ్ పాల్గొన్నారు.

ములుగు రూరల్ : మల్లంపల్లిలో పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న లక్ష్మణ్‌రావు, నాగజ్యోతి

గోవిందరావుపేట : పాదయాత్రలో పాల్గొన్న జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ హరిబాబు

కన్నాయిగూడెం : పాదయాత్రగా బయలుదేరిన బీఆర్ఎస్ మండల నాయకులు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

గణపురం, ఏప్రిల్ 26 : మండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మిరెడ్డిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడీసీఎంఎస్, మ్యాక్స్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డీసీవో వాల్యానాయక్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, ఏవో ఐలయ్య, డైరెక్టర్లు సధాకర్‌రావు, పూజారి రాజేందర్, గండు తిరుపతి, ముత్యాల రాజయ్య, కొడారి బాబు, చింతరెడ్డి సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లు పూర్తి

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లిలో నేడు నిర్వహించే జాబ్ మేళాకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే జీఎస్ఆర్ తెలిపారు. శనివారం ఆయన టాస్క్ ప్రతినిధి ప్రదీప్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

మొగుళ్లపల్లి : గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న ఐసీడీఎస్ సిబ్బంది

అంగన్‌వాడీ సెంటర్లలో అక్షరాభ్యాసం

గణపురం, ఏప్రిల్ 26 : గణపురం, బసరాజుపల్లి, మేరపల్లి అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజేందర్ హాజరై తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు అక్షరాభ్యాసం. గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పిల్లల ఇందిర, నారగాని వెంకటరమణ, బీ తిరుపతమ్మ, రాణి, అన్నపూర్ణ, శ్రావణి, దేవకమ్మ, ఆశలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసన

మొగుళ్లపల్లి/కాటారం, ఏప్రిల్ 26 : వేములపల్లి, అంకుసాపూర్, దామెరకుంట పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీడబ్ల్యూవో మల్లేశ్వరి, సీడీపీవో రాధిక హాజరై మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు రజిత, మాధవి, శివరాణి, వీణ, టీచర్లు జయలక్ష్మి, షహదా బేగం, శ్రీలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా చార్జిషీట్‌లు సమర్పించాలి

మాట్లాడుతున్న ఎస్పీ

ములుగురూరల్, ఏప్రిల్ 26 : న్యాయ స్థానాల్లో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు ప్రతి కేసు విచారణలో నిర్ణీత గడువులోగా చార్జీ షిట్‌లను న్యాయ స్థానాలకు స మర్పించాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కోర్టు విచారణలో సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాల్లో పోలీస్ వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ కిశోర్‌కుమార్, ఎస్సై జగదీశ్, ఐటీ సెల్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, సంధ్య, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి

కృష్ణకాలనీ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

వెంకటాపూర్ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 26 : భారతీయులను కాల్చి చంపిన ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ మూడేళ్లు అవుతున్నదని, ఇప్పటికైనా ఆర్మీ బలగాలను పెంచాలని కోరారు. టూరిస్ట్ ప్రాంతాల్లో సెక్యూరిటీని కట్టుదిట్టం చేయాలన్నారు. అగ్నివీర్ లాంటి రిక్రూట్‌మెంట్ కాకుండా పాత పద్ధతిలోనే ఆర్మీలోకి యువకులను తీసుకోవాలని కోరారు. నాయకులు క్యాథరాజు సతీశ్, నేరెళ్ల జోసెఫ్, జోగేశ్, దొంతర అజయ్, మేడి శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

వెంకటాపూర్, ఏప్రిల్ 26 : ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులను స్మరిస్తూ మండలకేంద్రంలో శనివారం రాత్రి స్థానిక యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణ కోసం యువకులంతా సైనికుల్లా పనిచేద్దామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో శెట్టి శ్రీధర్, రామిడి కర్ణాకర్‌రెడ్డి, బానోత్ యోగి, రాజ్‌కుమార్, రంజిత్, కిరణ్, హరీశ్, రమేశ్, రాజేశ్, వీనీల్, శ్రీకాంత్, ప్రేమేందర్, నరేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

శిఖం స్థలంలో మినీ స్టేడియం నిర్మించాలి

కాటారం, ఏప్రిల్ 26 : ఊర చెరువు శిఖం ఖాళీ స్థలాన్ని మినీ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాలకు కేటాయించి అభివృద్ధి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల మంత్రి శ్రీధర్‌బాబు రూ.కోటితో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని చెప్పారు. ఊర చెరువు ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకొని క్రీడా కాంప్లెక్స్ నిర్మాణానికి లేదా గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధు

మహదేవపూర్ (కాళేశ్వరం)/ మహాముత్తారం, ఏప్రిల్ 26 : కాళేశ్వరం గ్రామానికి చెందిన గంటా రాంనారాయణ గౌడ్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మంథనియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, పలిమెల మండలాధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మాజీ సర్పంచులు శ్రీపతిబాపు, వెన్నపురెడ్డి వసంతా మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, సీనియర్ నాయకులు అన్కారి ప్రకాశ్, పెండ్యాల మనోహర్, కూరతోట రాకేశ్ ఉన్నారు. అలాగే మహాముత్తారం మండలం ములుగుపల్లిలో మాజీ సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్ తల్లి మల్లక్క ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కర్మ, అదే గ్రామానికి చెందిన బోనాల సంతోష్ ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి పుట్ట మధు పూలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు మార్క రాముగౌడ్, మాజీ ఎంపీటీసీ సురేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కొర్రల శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా గద్దెలకు రంగులు

29వ వార్డులో పార్టీ జెండా గద్దెకు రంగు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండా గద్దెలకు రంగులు వేశారు. అనంతరం వార్డుల్లో సభకు రావాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి నుంచి ఒక్కరు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా ఆదివారం ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, నాయకులు పందిళ్ల రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

పుష్కరాల పనులు త్వరగా పూర్తి చేయాలి

మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 26 : కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాల పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులకు ఆదేశించారు. శనివారం పుష్కరాల పనులను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణ పనులు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

చిట్యాల, ఏప్రిల్ 26 : మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన వృద్ధుడు మురహరి రాజయ్య పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. శుక్రవారం రాత్రి రాజయ్య ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు అంటుకున్నాయి. ఇది గమనించిన గ్రామస్తులు వృద్ధ దంపతులను బయటకు తీసుకువచ్చి మంటలు ఆర్పివేశారు. బట్టలు, బియ్యం, వస్తువులు కాలిపోయాయని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. కాగా, శనివారం ఘటనా స్థలాన్ని రెవెన్యూ అధికారులు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. బాధిత వృద్ధ దంపతులకు 25 కేజీల బియ్యం అందించారు.

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

గణపురం, ఏప్రిల్ 26 : పేకాట ఆడుతున్న ఏడుగురిని శనివారం సీసీఎస్ పోలీసులు పట్టుకొని గణపురం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి.. గణపురం గ్రామానికి చెందిన ఆరుగురు. ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఒకరు మోరంచ వాగు సమీపంలో పేకాడుతుండగా పక్క సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. అనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.13వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

చీరెలు పంపిణీ చేయాలి

మంగపేట, ఏప్రిల్ 26 : దసరా, బతుకమ్మ పండుగకు గ్రామ పంచాయతీలకు వచ్చిన చీరెలు మహిళలకు పంపిణీ చేయాలని తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు, ఎస్సీఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్‌మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు రాజమల్ల సుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడారు. దసరా పండుగకు రెండు రోజుల ముందు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన చీరెలు నేటి వరకు పంపిణీ చేయకుండా జీపీల్లోనే భద్రపరచడం సబబు కాదన్నారు. కలెక్టర్ స్పందించి చీరెలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

రెవెన్యూ డివిజన